

రుద్రతండాలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, మే 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుద్ర తండాలో కొనసాగుతున్న వైద్యశిబిరాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి సందర్శించారు. తండాలో విషజ్వరాల లక్షణాలతో తండా వాసులు అస్వస్థతకు గురికావడంతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచనల మేరకు తండా లో వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. తండా లో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ గాయత్రి దేవి సైతం పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. శిబిరాన్ని సంద ర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి తండావాసులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తండా వాసులు భయపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. తండావాసులు పూర్తిగా కోలుకునేవరకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తారని వివరించారు. కార్యక్రమంలో తండా వాసులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న భక్తులు

**గుమ్మడిదల మే 18(ప్రభాతవార్త) :** మండలం పరిధిలోని కొత్తపల్లిలో భక్తిశ్రద్ధలతో శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్ర మం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురోహితులు ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో ఆలేటి జగన్మోహన్‌రెడ్డి, ఆలేటి వెంకట్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి. ఆలయ ధర్మకర్తలు విజయవంతంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించి, అనం తరం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, లలిత నరసింహారెడ్డి, ఆంజనేయులు,రాజశేఖర్, వేణు, దేవేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, మంగయ్య, సదానందరెడ్డి, గోపాల్,సత్యయ్య, చక్రపాణి, నాగేష్ గౌడ్, వినోద్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ భూషణ్‌భారత్‌కు సన్మానం



నూతన ఎస్సైని సన్మానిస్తున్న మాజీ చింతల నరేందర్‌రెడ్డి యువసేన

**గుమ్మడిదల మే 18 (ప్రభాతవార్త) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్ఐగా వచ్చిన భూషణ్ భారత్‌ను కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి గోవర్ధన్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నరేందర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, జైశంకర్‌గౌడ్, ప్రకృతి నివాస్ కాలనీ అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ బి.నర్సింలు, దర్గా వీరేష్, ఆకుల ఆంజనేయులు, రామగౌడ్, కె.రాజిరెడ్డి, కె.రవీందర్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ఎస్.యాదవ్, వినోద్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, నర్సింలు, మహేష్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రకు తరలివెళదాం




మాట్లాడుతున్న నాయకులు

**కోహెడ, మే 18, ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే హిందూ ఏక్తాయాత్రకు మండలం నుంచి భారీగా తరలిరావాలని ఏక్తా యాత్ర మండల ఇంచార్జి పైడిపల్లి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. కోహెడ మండల కేంద్రంలోని పూసల సంఘం భవనంలో బిజెపి మండల అధ్య క్షులు జాలిగం రమేష్ అధ్యక్షతన హిందూ ఏక్తాయాత్ర మండల సన్నాహక సమావేశం నిర్వహించారు. మండలంలోని 27 గ్రామాల పార్టీ శ్రేణులు బూతుకు 30మంది తగ్గకుండా హిందూ సమాజాన్ని ఏక్తాయాత్రకు తీసుకు రావాలని సూచించారు. అనంతరం ఏక్తామాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకలు వేంకటేశం, నర్సయ్య, చంద్రశేఖర్‌రెడ్డ, బాపురెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రజినీకాంత్‌రెడ్డి, జగన్, సతీష్, శ్రీకాంత్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాగర్‌రావు, రంజిత్, రాములు,సాగర్, సుధాకర్‌చ, బాలయ్య, శ్రీపాల్, కరుణాకర్, లక్ష్మారెడ్డి, సంతప్‌రెడ్డి, పర్శరాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 18, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో శ్రీ బ్రహరాంబిక మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు శోభాయమానంగా నిర్వహించారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలకు పటాన్‌చెరు నియోజకవర్గ బిర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ్‌రెడ్డి వెంట జిన్నారం నాయకులు కొలను బాల్‌రెడ్డి, గుమ్మడిదల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని పూజలు చేస్తున్న ఆదర్శ్‌రెడ్డి

# ప్యారానగర్ డంపింగ్‌యార్డ్ ఏర్పాటును నిలిపేయాలి

**గుమ్మడిదల, మే 18(ప్రభాతవార్త) :** గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా చేప ట్టిన రిలే నిరాహారదీక్ష 103వ రోజుకు చేరుకుంది. ఈదీక్షకు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మద్దతు తెలుపుతున్నారు. ఆదివారం దీక్షా శిబిరానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రజల జీవితాలను ప్రభావితం చేసే ఎలాంటి ప్రాజెక్టు తీసుకొచ్చినప్పటికీ, అది ప్రజల అభిప్రా యాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం పర్యావరణానికి హానికరం కావ డంతోపాటు, స్థానికుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టివేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. డంపింగ్‌యార్డ్ కోసం పచ్చని అడవి, ప్రజల నివాస ప్రాంతాలను ఎంచుకోవడం అన్యాయమే కాకుండా, ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని గోవర్ధన్‌రెడ్డి పేర్కొ న్నారు. ప్రజలు 103 రోజులుగా శాంతియుతంగా




దీక్షలో పాల్గొన్న నాయకులు

తమ డిమాండ్లను చెప్పుకుంటూ దీక్షలో పాల్గొనడం ఎంతో అభినందనీయం. ప్రభుత్వం తక్షణమే దీనిపై స్పందించి, ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని డంపింగ్ యార్డ్ ప్రాజెక్టును రద్దు చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుమ్మడిదల రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, దేవేందర్ రెడ్డి, సూర్యనారాయణ, చక్రపాణి, వినోద్‌గౌడ్, వెంకటేష్ యాదవ్ సంఘీభావం తెలిపారు.

# పెట్రోల్ ట్యాంకర్‌లో మంటలు..

### తృటిలో తప్పిన ప్రమాదం

**కుషాయిగూడ, మే 18,ప్రభాతవార్త:** చర్లపల్లిలోని ఓ పెట్రోల్‌ట్యాంకర్‌లో చెలరేగిన మంటలను గమనించి డ్రైవర్ అప్రమత్తమై చాకచాక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఉండడంతో పదుల సంఖ్యలో ట్యాంకర్లు పెట్రోల్, డిజీల్ కోసం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం పెట్రోల్ ట్యాంకర్ రోడ్డుపై వెళ్తుండడంతోనే ఒక్కసారిగా దానిపై కనిపించిన మంటలను చూసి స్థానికులు డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు. వెంటనే అతను పక్కకు వెళ్లి ఆపి చూడడంతో ఆకస్మాకంగా మంటలు పక్క ట్యాంకర్లకు సైతం అంటుకున్నాయి. వెంటనే చర్లపల్లి ఇన్‌స్పెక్టర్ రవికుమార్, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సకాలంలో ఫైరింజన్ వచ్చి మంటలను అదుపుచేశాయి. లేదంటే పెద్ద ప్రమాదం జరిగేదని స్థానికులు చెబుతున్నారు.

**మైలార్‌దేవ్‌పల్లిలో ఘటన..**

**అత్తాపూర్, మే 18, ప్రభాతవార్త:** షార్టు సర్క్యూట్ కారణంగా ఆదివారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ



మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన అగ్నిప్రమాదం

మూడంతస్తుల భవనంలో స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఎస్ఐ పైడి నాయుడు కథనం ప్రకారం.. మొఘల్ కాలనీలో జీప్లస్ మూడంతస్తుల భవనంలోని ఓ ఫ్లాట్ లో అగ్ని ప్రమాదం సంభవించి భారీగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ఫ్లాట్‌ఓనర్స్ ఫైర్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేయడంతో వెంటనే చాంద్రాయణగుట్ట ఫైర్ స్టేషన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. అయితే ప్రమాదం జరిగిన భవనంలో ఆరేడు కుటుంబాలు నివసిస్తున్నాయి. ఘటన సమయంలో పదిమంది భవనంలో ఉండడంతో వారిని అగ్నిమాపక సిబ్బంది సురక్షితంగా కిందికి దింపారు. ఎలాంటి ఆస్తినష్టం, ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా ఇన్‌స్పెక్టర్ నరేందర్ ఘటనపై సంప్రదించగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి ఈ ప్రమాదం జరగలేదని చెప్పడం గమనార్హం.

## నేడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి

**చిక్కడపల్లి, మే 18 ప్రభాతవార్త:** దక్షి ణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట ముఖ్య నాయకులో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబోతు న్నట్లు కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్. వినయ్ కుమార్ తెలిపారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజర్ రమణ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ సుందరయ్య స్మృతిలో ఆయన ఆశయాలను కొనసాగించడానికి 1987 సంవత్సరంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిం దన్నారు. విద్య, వైద్యం, నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ వంటి వాటిలో కేంద్రం ద్వారా నిర్వహిస్తున్నామని వివరించారు. 19న ఎస్వికే ట్రస్ట్ అధ్యక్షుడు బీవీ రాఘవులు అధ్యక్షతన ఖినేటి రాజకీయాలు భగత్ సింగ్ ప్రాసంగికతఖి అంశంపై పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ చమన్ లాల్ ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో ట్రస్ట్ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కూడా ప్రసంగిస్తారని తెలిపారు. సభ అనంతరం భగత్ సింగ్ పై ఏకపాత్రాభినయం, నాటిక, సుందరయ్య పై రాసిన పాటలకు నృత్య ప్రదర్శన ఉంటుందని, ఆటలు వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం జరుగుతుందని వివరించారు.

తెలంగాణ సంప్రదాయాలు పండుగలలో

## డాక్టర్ అంబేద్కర్ విద్యాసంస్థల ప్రతిభ

**చిక్కడపల్లి, మే 18 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విద్యాసంస్థల విద్యార్థులు తెలంగాణ సంప్రదాయాలు పండుగలు కార్యక్రమం లో భాగంగా ఆదివారం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో ఉత్తమప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. నటరాజ్ అకాడమీ మరియు అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ డాన్స్ ఐకాన్ అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్ర మం జరిగింది. ఇందులో దాదాపు ఇరవైకి పైగా బృందాలు పాల్గొనగా డా బి ఆర్ అంబెద్కర్ విద్య సంస్థల విద్యార్థులు తమదైన ప్రత్యేకతను నిలుపుకుని ఉత్తమ డాన్స్ ఐకాన్ అవార్డుని గెలుచుకున్నారు. శుక్రవారం ఈ సందర్భంగా విద్య సంస్థల కరెస్పాండెంట్ జి.సరోజా వివేక్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థు లని అభినందించారు. కార్యక్రమంలో నటరాజ్ అకాడమీ ఫౌండర్ నల్ల గిరి, అక్షిత ఫౌండేషన్ ఫౌండర్ బిట్టు, డాన్స్ మాస్టర్ నవీన్ సుంకరి పాల్గొన్నారు


### మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**చిక్కడపల్లి, మే 18 ప్రభాతవార్త:** చిక్కడపల్లి, నల్లకుంట తదితర ప్రాంతాలలో ఆదివారం అసోసియేషన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ సెటిల్డ్ యట్ హైదరాబాద్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నళిని మోహన్, బుచ్చిరాజు ఆధ్వర్యంలో వేసవిని పురస్కరించుకుని చలివేంద్రం ప్రారంభించారు. వాహన దారులకు, బాటసారులకు బస్సులో వెళ్ళేప్రయానికులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు. తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమంలో భాగంగా వీటిని పంపిణీ చేసినట్టు బుచ్చిరాజు వివరించారు.

# మడిగెలను అందించాలి..మున్సిపల్ ఆదాయాన్ని పెంచాలి

### బిఆర్ఎస్ నాయకుల డిమాండ్

**జహీరాబాద్, మే 18, ప్రభాతవార్త:** పట్టణం లోని జాతీయ రహదారి పక్కలో నిర్మించిన సమీ కృత సముదాయ భవన మడిగెలను వ్యాపారులకు (లబ్ధిదారులకు) అందించి మున్సిపల్ ఆదాయం పెరిగేలా చొరవతీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాం లో 11 కోట్ల ఎస్‌డిఎఫ్ నిధులతో 67 దుకాణాలతో నిర్మించిన సమీకృత భవనాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు 27 డిసెంబర్ 2022న ప్రారంభించి నట్లు గుర్తు చేశారు. గుత్తేదారుకు గత ప్రభుత్వ హయాంలోనే 7 కోట్ల నిధులను మంజూరు చేసింద న్నారు. లక్షల రూపాయల డిపాజిట్ తీసుకుని 53 దుకాణాలను వేలం ద్వార వ్యాపారాలు చేసుకు నేందుకు వ్యాపారులకు కేటాయించారన్నారు. 23 ఫిబ్రవరి 2024న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా పురపాక సమీక్ష సమావేశంలో గుత్తేదారు నుంచి కలెక్టర్ సమక్షంలో దుకాణాల తాళాలను మున్సిపల్ కమిషనర్‌కు అం



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

దించారన్నారు. 15 మాసాలు గడుస్తున్నా మున్సి పల్ అధికారులు వేలంలో దుకాణాలను దక్కించు కున్న వారికి వ్యాపారాలు చేసుకునేలా అవకాశాలు కల్పించకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపిం చారు. వ్యాపారులకు దుకాణాలు కేటాయించక పోవడంతో మున్సిపల్ ఆదాయానికి గడిపడటంతో పాటు వ్యాపారులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతు న్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి లబ్ధిదారులకు దుకాణాలు కేటాయించా లని, లేదంటే వ్యాపారులు అందచేసిన డిపాజిట్లను వడ్డీతో కలిసి తిరిగి చెల్లించాలని సూచించారు. అధికారులు స్పందించకుంటే బిఆర్ఎస్ హయాంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు నామ రవికిరణ్, బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, తులసీదాస్‌గుప్తా, అశం, మజ్జిగ విశ్వేశర్, అప్పిరాజు, శంకర్, నిఖిల్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ... సౌకర్యాల లేమి...

### కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**చిన్నశంకరంపేట, మే 18, ప్రభాతవార్త:** వలసలను నివారించేందుకు ఏర్పాటైన ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు కనిస సౌక ర్యాలు కరువయ్యాయి. ఉపాధి హామీ చట్టం ప్రకా రం.. పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ కల్పిం చడంతోపాటు తాగునీరు ప్రథమచికిత్స కిట్లు అంద చేయాల్సి ఉన్నా అవి అమలుకు నోచుకోవడం లేదు. దీంతో కూలీలు ఎండలో అవస్థలు పడుతున్నారు.



ఎండలో ఉపాధి హామి కూలీలు

ప్రభుత్వం ఉపాధి హామి కూలీలకు కనీస సౌక ర్యాలు కల్పించాల్సి ఉన్న మండల స్థాయి అధికా రుల పర్యవేక్షణ లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నశంకరంపేట మండల పరిధి కామారంలో ఉపాధి కూలీలు తాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎండ తీవ్రత ఉండటంతో కాసేపు సేద తీరడానికి నీడ కల్పించాల్సి ఉండగా ఏ గ్రామంలో కూడ ఏర్పాట్లు చేయడంలేదు. తాగడానికి సొంతంగా నీటిని దబ్బా లలో తెచ్చుకుంటున్నామని అన్నారు. రెండు వారా లుగా పనిచేసిన ఉపాధి డబ్బులు ఖాతాలలో జమ కాలేదని, ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కూలీలు కోరతున్నారు. మండల వ్యాప్తంగా ఉపాధి కూలీల పరిస్థితి ఇలానే ఉంది. ఈ విషయమై ఏపివో రాజ్‌కుమార్‌ను 'వార్త' వివ రణ కోరగా ఆయా గ్రామాల పంచాయతీ కార్యద ర్శులు ఈజీఎస్ సిబ్బందికి తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించినట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులను పర్య వేక్షించి కూలీలకు తగిన సౌకర్యాలను కల్పించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. కూలీచేసిన డబ్బులు త్వరలోనే వారి ఖాతాలలో జమ అవుతాయన్నారు. ఉపాధి కూలీలు ఆందోళన చెందవద్దన్నారు.



రాజగోపురాని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, మే 18 ప్రభాతవార్త:** పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మరోసారి దైవభక్తిని చాటుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తం గా 200కు పైగా దేవాలయాలను సొంత నిధులతో నిర్మించడంతోపాటు పురాతన ఆలయా లను జీర్ణోద్ధారణ చేస్తున్నారు.తాజాగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజక వర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని జీవి గుట్ట కాలనీలో నూతనంగా నిర్మించిన రాధాకృష్ణ దేవాలయం రాజగోపురం నిర్మాణానికి 27 లక్షల భారీ విరాళం అందించారు. ఆదివారం ఉదయం స్థానిక ఆలయ కమిటీ ప్రతినిధుల తో కలిసి రాజగోపురాన్ని ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులోనూ దేవాల యం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్,మాజీ కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

**కొమురవెల్లి, మే 18, ప్రభాతవార్త :** మండలకేంద్రంలో ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంగు రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఉద యం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన శిబి రంలో 160 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 65 మందికి శాస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. శస్త్రచికిత్సలు అవసరం ఉన్న వారికి ఉచితంగా చికిత్సలు చేయిస్తామని బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుల రాజేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, క్రీడాకారులకు, పేదలకు ఎన్నో సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని భవిష్యత్‌లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో కుళ్లిన మాంసం విక్రయం

### -బుధవారం కోసిన మేక తలను ఆదివారం విక్రయం

### -ప్రజల నిలదీతతో నిజం ఒప్పుకున్న యజమాని

**చౌటకూరు, మే 18, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో కుళ్లిన మాసం విక్రయాలు జరుపుతూ ప్రజలు అనారోగ్యానికి గురయ్యేలా చేస్తున్నారు. గ్రామానికి చెందిన ఆరెకటికె ధన్‌రాజ్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసుకున్న దుకాణంలో మాసం విక్రయిస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. గ్రామానికి చెందిన బైరు కిరణ్ దుకాణ సముదాయానికి చేరుకుని మేక తలకాయ ఉందా అని ధన్‌రాజ్‌ను అడగగా ఉందంటూ మేక తలకాయను చూపిస్తూ 7వందల రూపయాలు చెల్లించాలని చెప్పడంతో బైరు కిరణ్ డబ్బులు చెల్లంచి మేక తలకాయను చేతితో పట్టుకుని పరిశీలించగా మేక తలకాయ మెత్తగా ఉండటాన్ని గమనించి తలకాయ పూర్తిగా కుళ్లిపోయి కానవచ్చింది. కుళ్లిన మాంసాన్ని విక్రయిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నావంటే యజమాని ధన్‌రాజ్‌ను బైరు కిరణ్ నీలదీయడంతో ఈ నెల 14న మేకకు కోశామని ఒప్పుకోవడంతో అక్కడికి చేరుకున్న ప్రజలు యాజమాని ధన్‌రాజ్‌ను నిలదీస్తూ మాంసం దుకాణాన్ని మూసేయాలని లేకుంటు విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోతామని హెచ్చరించారు.

### గుల్జారా హౌస్ వద్ద ఉన్న భవనంలోని

## బాధితులకు తక్షణ సహాయం అందించాలి

**బేగంపేట మే 18,ప్రభాతవార్త :** గుల్జారా హౌస్ వద్ద ఉన్న భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటన బాదితులకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి ఆదుకోవాలని చెక్కల కాంచనమాల విజ్ఞప్తి చేసారు.ఈ ఘటనలో 17మంది మృతి చెందారని,మృతుల్లో ఇద్దరు చిన్నారులు,నలుగురు మహిళలు ఉన్నారని,ప్రమాదంతో భవనంలో ఉన్న పలువురు శ్వాస ఆడక స్పృహ కోల్పోయారని,వారందరినీ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కాంచన మాల అన్నారు.ఈ ఘటన లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

## సార్వకాలీనతకు చిహ్నం చలం రచనలు

### ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి

**రవీంద్రభారతి, మే 18 ప్రభాతవార్త :** చలం రచనలు చేసిన 8దశాబ్దాల తర్వాత ఇప్పటికీ ఆయన రచనలను గురించి మాట్లాడుకుంటున్నామంటే ఆ రచనల సార్వకాలీనతను అర్థం చేసుకోవచ్చునని ప్రముఖ రచయిత్రి నెల్లుట్ల రమాదేవి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన జీవజలం చలం సాహిత్య స్మారకోపన్యాస సభలో హాజరైన ప్రముఖులు ముందుగా చలం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి చలం స్త్రీ, ప్రేమలేఖల గ్రంథాలపై నెల్లుట్ల రమాదేవి ప్రసంగిస్తూ ఉన్నతమైన స్వచ్ఛ మైన షరత్తుల్లేని ప్రేమను వ్యక్తంచేస్తూ చలం ప్రేమలేఖలు వ్రాసారని, ఇందులో కొన్ని వ్యక్తులకు రాసినవైతే మరికొన్ని ఊహామూర్తులకు వ్రాసిన వని, గొప్ప ప్రేమలేనిదే ప్రేమలేఖలు వ్రాయలేరని చలం అంటాడని ఆమె తెలిపారు. ప్రేమలేఖలు పుస్తకం చదవడం ఒక అద్భుతమైన అనుభవమని రమాదేవి అభిప్రాయపడ్డారు. అనంతరం కె.ఎన్.మల్లీశ్వరి చలం స్త్రీ, ప్రేమలేఖల గ్రంథాలపై ప్రసంగిస్తూ కామం, మోహం వేరని, స్త్రీ పురుషుల మధ్య మోహం లేకపోతే ఆ పెళ్లి విచ్ఛిన్నం అయినట్లేనని అన్నారన్నారు. మోనోగమీ ఆదర్శం కానీ వ్యక్తిగతంగా రకరకాల కారణాల వల్ల అది సాధ్యం కాదని, అందం, గుణం, తెలివి, మృధుత్వం, క్రీడలు, సమర్థత, రసికత, మానసిక అనుభూతి, అర్థంకాని ఆత్మాకర్షణ ఉంటాయని ఇవి సంఘనీతికి అందవన్నారని పేర్కొన్నారు. చలం భావన కన్వీనర్ డా. నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ తెలుగు అక్షరంమీద అచంచల ప్రభావం వేసినవాడు చలం అని, చలం రచనలకు వెన్నుముక స్త్రీ వ్యాస సంపుటమన్నారు. అలాగే ప్రేమలేఖలు కూడా స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, స్త్రీ పురుష సమానత్వాన్నీ ఏ ఆధిపత్యాలులేని జీవితం స్త్రీ గడపాలని చలం ఆకాంక్షించారని తెలిపారు. మనుధర్మాల స్థానంలో స్త్రీ స్వేచ్ఛ రావాలనేది మనం గ్రహించాలని, ఆర్థిక స్వాతంత్ర్యం లభించిన తర్వాతే స్త్రీకి విద్య అవసరమని అన్నారు. చలం స్త్రీ పురుషుల సంబంధాల్లో పునాదిని ప్రశ్నించే రచనలు చేశారని, స్త్రీ పురుషులు దంపతులు కావాలంటే సంపూర్ణస్వేచ్ఛ ఉండాలని, ప్రేమబంధాలే కానీ అధికారాంక్షలు ఉండరాదని చలం అన్నాడని నాళేశ్వరంశంకరం వివరించారు. ఈ సభలో తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డా. నందిని సిధారెడ్డి తదితర రచయితలు పాల్గొన్నారు. చివరిగా చలం స్త్రీ, ప్రేమలేఖలలోని కొన్ని ముఖ్యభాగాలను పలువురు రచయిత్రులు వినిపించారు.



చలం చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పిస్తున్న నాళేశ్వరంశంకరం, నందినిసిధారెడ్డి, మల్లీశ్వరి, రమాదేవి తదితర రచయిత్రులు

## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

నర్సాపూర్, మే 18 ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కేతకి భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ నిర్మాణ దాత, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి కి రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీ కేతకి భ్రమరాంబిక సైతం మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు చేసి న అనంతరం రుద్రాభిషేకం, నమ్మకం చమకం వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరినీ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లంగా ఉంచాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ తో పాటు ఆలయ పూజారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదం ఘటనా స్థలాన్ని సందర్శించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు

చార్మినార్,మే 18 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ గుల్జార్‌హౌస్‌లో ఆదివారం ఉదయం జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 17 మంది మార్వాడీలు మృతి చెందిన విషయం విధితమే.ఆదివారం మధ్యాహ్నం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,దామోదర్ రాజ నర్సింహ,రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్,రాష్ట్ర బీసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్‌లు కలిసి అగ్ని ప్రమాదం జరిగిన గుల్జార్‌హౌస్‌లోని ప్రహ్లద్ మోదీ నివాసాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మృతులకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మండల పరిషత్‌లో పోస్టులు ఖాళీ

-ఖాళీగా 4 పోస్టులు.. భర్తీ చేయాలని వేడుకోలు

మనూర్, మే 18, ప్రభాతవార్త: మండల ప్రజలు సమస్యలకు గురికాకుండా ఉండాలంటే మండల పరిషత్ కార్యాలయంలో ఆయా శాఖలకు అధికారులు విధులు నిర్వహిస్తూ ఉండాల్సిన అవసరం ఉంటుంది. మనూర్ మండల పరిషత్ కార్యాలయంలో మాత్రం ఎంపిడిఓతో పాటు సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, రెండు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంపిడిఓ విధులు నిర్వహిస్తున్న హైమద్ హుస్సేన్‌కు ఇంచార్జి ఎంపిడిగా బాధ్యలు అప్పగించి ఉన్నతాధికారులు మమ అనిపించుకున్నారు. ఎంపిడి ఇంచార్జిగా ఉండటం, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులతో పాటు రెండు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో మండల ప్రజలు ఏ మాత్రం సేవలు అందుకుంటున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనలేదు. జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

కొల్చారం, మే 18,ప్రభాతవార్త: జిల్లాలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీ కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. పలువురు బాలింతలతో మాట్లాడారు. ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని? గత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ మదన్ మోహన్, ఎంపిహెచ్ఈవో గ్లోరి ప్రియాంక, ఎమ్ఎల్పి ప్రవీణ హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ తదితరులు ఉన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



న్యాయమూర్తి శ్రీసుధాకి మెమోంటోతోసత్కరిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

చిన్నకోడూరు, మే 18, ప్రభాతవార్త : హైకోర్టు న్యాయమూర్తి పి. శ్రీసుధాను చిన్నకోడూరు మండల పరిధిలోని రంగనాయకసాగర్ అతిథి గృహంలో ఆదివారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. శనివారం సరస్వతి నది పుష్కరాలకు కాళేశ్వరం వెళ్లిన న్యాయమూర్తి తిరిగి హైదారాబాద్ వెళ్తున్న క్రమంలో భోజనం చేసి కాసేపు విశ్రాంతి కోసం రంగనాయకసాగర్ అతిథిగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో న్యాయ విషయాలపై కాసేపు చర్చించారు. న్యాయమూర్తిని జిల్లా కలెక్టర్ మను చౌదరి శాలువాతో సత్కారించి మెమోంటోను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి, ఆర్డీఓ సదానందం,ఏసీపీ మధు, తహశీల్దార్ హరి కిరణ్‌కుమార్, ఎస్ఐ బాలకృష్ణ, న్యాయ,రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## రెండో రోజు ఘనంగా స్వామి వారి స్వర్ణోత్సవాలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :



స్వామి వారి ఆలయంలో హోమాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మోహినీపూర శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ స్వర్ణోత్సవ, బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వైనతేయ ఇష్టి(కాలసర్ప దోష నివారణ, సత్ సంతాంభివృద్ధి) హోమాన్ని వేద పండితులు నిర్వహించారు. అనంతరం ధ్వజా రోహణం నిర్వహించారు. అంతకు ముందు విష్వక్సేన ఆరాధన, పుణ్యావచనం, యాగశాల ప్రవేశం, శాంతి పాఠం, ఆరణి మథనం, అగ్నిప్రతిష్ట కార్య క్రమాలు ఘనంగా నిర్వహించారు.సాయంత్రం భేరిపూజ, దేవతాహ్వానం జరిగింది. స్వర్ణోత్సవాలన పురస్కరించుకొని శ్రీ త్రిదండి దేవనాథ్ చిన జీయర్ స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రమేష్ విష్ణు, కార్యనిర్వహణాధికారి విశ్వనాథశర్మ, డైరెక్టర్లు దాస శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, బాలరాజు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.ఉత్సవాల సందర్భంగా భక్తులు పెద్దయెత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు.

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం

సదాశివపేట, మే 18(ప్రభాతవార్త) : పదవ తరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులకు పట్టణంలోని లోపలి కోట పద్మశాలి కులదైవం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం చేశారు. ఇంటర్ విద్యార్థులు గున్నాల సందీప్, నాగారం మైత్రి, మునిపల్లి శ్రీకర్, పదవ తరగతి విద్యార్థులు పోల మానస్, గున్నాల శరణ్యలకు పూల మాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పద్మశాలి కులదైవం అధ్య క్షుడు మునిపల్లి రామకృష్ణ మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులు చదువులో మరింతగా రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్య క్రమంలో లోపలికోట హనుమాన్ మందిరం కమిటీ అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్, కాశీనాథవ, గణేశం, మద్దెల రమేష్, హనుమాన్ మందిరం కమిటీ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

కొండాపూర్, మే 18,ప్రభాతవార్త: మండలంలోని గంగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్ ఆదివారం మృతి చెందారు. మృతిపట్ల ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. ప్రేమ్‌కుమార్ అంతక్రియల్లో చింత ప్రభాకర్ తనయుడు చింత సాయి నాథ్ పాల్గొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రేమ్ కుమార్ మృతి చెందడం చాలా బాధాకరమని చింత సాయినాథ్ అన్నారు చింత సాయినాథ్ వెంట మండల పార్టీ అధ్యక్షులు విఠల్, మాజీ సర్పంచ్ నర్సింలు, అంజిరెడ్డి, ప్రభూ స్వామీ, పాండు, వివిధ గ్రామాల నుంచి పార్టీ కార్యకర్తలు ఉన్నారు

# చదువు లేకుంటే జీవితానికి అర్థం లేదు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:
విద్య ఉద్యోగం కోసం కాదని దేశం, సమాజం పట్ల బాధ్యత పెంచుతుందని..చదువు లేకుంటే జీవితానికి ఆర్థం లేదని మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు.జిల్లా కేంద్రంలోని గౌరీ నీలకంటేశ్వర స్వామి 34వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వామి వారి కళ్యాణంలో ఆదివారం పాల్గొని టెన్త్,ఇంటర్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతతో ఆలయాన్ని సమాజాన్ని దిన దినాభివృద్ధి చేస్తున్న నీలకంఠ సమాజం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రథోత్సవం సందర్భంగా రథాన్ని అద్భుతంగా తయారు చేసిన శిల్పిని సన్మానం చేశారు. కార్యక్రమంలో నీలకంఠ సమాజం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారి దీవెనలతో అన్నింటా దిగ్విజయం కావాలి**

అమ్మవారి దీవెనలతో అన్నింటా దిగ్విజయం కావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండలం కోదండ రావుపల్లిలో ఆదివారం నిర్వహించిన పోచమ్మ దేవాలయం ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎండ కాలం కూడా చెరువుల్లో, కుంటల్లో జల కళ ఉందన్నారు.10 యేండ్లలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామని అమ్మవారి దీవెనలతో అన్నింటా మంచి జరగాలన్నారు. రూ.50 వేలు ఆలయ నిర్వహకులకు విరాళంగా అందించారు. అనంతరం ఆయనను గ్రామస్తులు, ఆలయ నిర్వహకులు ఘనంగా సత్కరించారు. ఆయన వెంట బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.అనంతరం ఇబ్రహీంపూర్‌లో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇబ్రహీంపూర్ దేశంలోనే ఆదర్శంగా నిలించిందన్నారు. ఎన్నో దేశ విదేశాల నుంచి ఈ గ్రామ అభివృద్ధిని చూసి నేర్చుకున్నారని తెలిపారు. పెద్దమ్మ తల్లి అనుగ్రహం అందరిపై ఉండాలన్నారు.



పెద్దమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న హరీష్‌రావు




జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన బివిఆర్ఐటి విద్యార్థులు

## జాతీయస్థాయి పోటీలలో విజేతలుగా బివిఆర్ఐటి విద్యార్థులు

నర్సాపూర్, మే 18 ప్రభాతవార్త : నర్సాపూర్ సమీపంలోని బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ ఎల్ అండ్ టి టెక్నో జిఎం విద్యార్థి ప్రాజెక్టు పోటీల్లో విజేతలుగా నిలిచారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబేలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెంగళూరులో శనివారం నిర్వహించిన ఎల్ అండ్ టి టెక్నోజియం జాతీయస్థాయి విద్యా ప్రాజెక్టు జట్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ఎనిమిదవ జాతీయస్థాయి ఎల్ అండ్ టి టెక్నో జి యం పోటీలకు దేశవ్యాప్తంగా 569 విద్యాసంస్థల నుండి 4669 కాన్సెప్ లు సమర్పించి 40,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా 36 జట్లు ఫైనల్స్ కు చేరుకున్నాయని తెలిపారు. ఈ ఫైనల్స్ పోటీల్లో బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యార్థి ప్రాజెక్టులకు అవార్డులు గెలుచుకున్నారని తెలిపారు. ఎల్ అండ్ టి టెక్నోజియం ఫైనల్ పోటీలలో ఈసీఈ విద్యార్థులు రెండవ రన్నర్ గా నిలిచారని పేర్కొన్నారు. రెండవ రన్నర్ గా గెలుపొంది అవార్డు గెలుసుకోవడమే కాకుండా మూడు లక్షల నగదు బహుమతిని అందుకున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కేవీ విష్ణు రాజు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలలో గెలుపొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ కళాశాలలో అధునాతన పద్ధతులు, నూతన ల్యాబ్ వసతులు కల్పించడం ద్వారా విద్యార్థులు అధ్యాపకులు మంచి రీసర్చ్ పరిశోధనలు చేయడానికి ప్రోత్సాహం ఉందన్నారు. విద్యార్థులు ఈ విధంగా అభివృద్ధి చెందుతుంటే ఎంతో ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా గెలిచిన విద్యార్థులను శ్రీవిష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి విష్ణురాజుతోపాటు విభాగాధిపతులు అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యాసంస్థల వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ఆదిత్య విస్సం, కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీమీప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 21న కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు

నాగల్‌గిద్ద, మే 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని కరస్‌గుత్తిలోని ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో ఈ నెల 21న 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సంలో విద్యను అందుకునేందుకు స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇంద్రజ పేర్కొన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న ఎంపిసి, బైపిపి సీట్లను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్‌ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలకు కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు నిర్వహిస్తామని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఇంద్రజ వివరించారు.

## అలియన్స్ ఆధ్వర్యంలో పేద అమ్మాయి పెళ్లి

సిద్దిపేట అర్బన్, మే 18, ప్రభాతవార్త : అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ గందే ఈశ్వర్ చరణ్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణానికి చెందిన పేదఇంటి అమ్మాయి వివాహం ఆదివారం కోటిలింగాల దేవాలయం లో హిందూ సాంప్రదాయం ప్రకారం నిర్వహించి 350 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. పేదింటి అమ్మాయి పెళ్లి అలియన్స్ సభ్యుల సహాయ సహకారంతో నిర్వహించారు.ఇప్పటి వరకు అలియన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 10 పెళ్లిలు నిర్వహించినట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, అంజయ్య, బాలచంద్రం, వైకుంతం,అంతయ్య, జిల్లా అఫీసర్స్ పాల్గొన్నారు.




పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ స్వాములు

## హనుమాన్ స్వాముల పాదయాత్ర ప్రారంభం

### భజనలు, సంగీతంతో హోరెత్తిన సంబరం

సిద్దిపేట రూరల్, మే 18, ప్రభాతవార్త : భజనలు, భక్తి పాటలు..మంగళ హారతులతో హనుమాన్ స్వాముల పాదయాత్ర అంగరంగ వైభంగా ఆదివారం ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలోని కోటిలింగాల దేవాలయం నుంచి కొండగట్టుకు వివిధ ప్రాంతాల నుంచి 100 మంది హనుమాన్ స్వాములు ఈ పాదయాత్రలో భక్తి భావంతో పాల్గొన్నారు. హనుమాన్ స్వామి సంగం మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో ప్రారంభమైన పాదయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. పాదయాత్రలో పాల్గొనే హనుమాన్ స్వాములకు ఆహారం,పండ్లు,నీళ్లు,వసతి సౌకర్యాలను మధుసూదన్‌రెడ్డి మిత్రుల సౌజన్యంతో సమకూర్చారు. ఆదివారం రాత్రి సిద్దిపేట సమీపంలోని పెద్దమ్మగుడి వద్ద స్వాములు నిద్రిస్తారు. సోమవారం ఉదయం నుంచి పాదయాత్ర మళ్లీ ప్రారంభం అవుతుంది. బుధవారం రాత్రి స్వాముల పాదయాత్ర కొండగట్టుకు చేరుకుంటుంది. ఈ సందర్భంగా భజనలు,భక్తి గీతాలు, డీజే సంగీతం పాదయాత్రను ఉత్సాహభరితం చేసింది.

## కంగ్టి ఎస్ఐగా సిద్ధ దుర్గారెడ్డి

నారాయనఖేడ్, మే 18 ప్రభాతవార్త : కంగ్టి పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా దుర్గారెడ్డిని నియమిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు శనివారం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన ఎస్ఐ విజయ్‌కుమార్ జిల్లా కేంద్రంలోని వీఆర్కు బదిలీ అయ్యారు. అక్కడ వీఆర్‌గా ఉన్న దుర్గారెడ్డి బదిలీపై కంగ్టికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని కోరారు.

## అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కెసిఆర్ భరోసా

మర్కుక్, మే 18, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్రవెల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో మాజీ సిఎం కెసిఆర్‌ను అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబసభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలను బలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని కెసిఆర్ ఆదుకుంటున్న విషయం తెలిసిందే!. కిష్టయ్య కుమార్తె ప్రియాంక చదువుకు కెసిఆర్ ఆర్థికసాయం అందిస్తున్నారు. వైద్య విద్యలో అసక్తికనబరిచిన ప్రియాంకను ఎంబిబిఎస్ చదివించారు. పిజిచేస్తున్న డాక్టర్ ప్రియాంక చదువుకు కావాల్సిన ఆర్థిక సాయాన్ని ఆదివారం కెసిఆర్ కిష్టయ్య భార్య పిల్లలకు అందించారు. కిష్టయ్య కుమారుడు రాహుల్ వివాహం నిశ్చయమైన విషయాన్ని తెలుసుకున్న కెసిఆర్ సంతోషం వ్యక్తం చేశారు. కిష్టయ్య కటుంబానికి తన సంపూర్ణ సహకారం ఎప్పటికీ ఉంటుందని కెసిఆర్ భరోసా ఇచ్చారు.



కెసిఆర్‌ను కలిసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబీకులు

# పేదవారికి కార్పొరేట్ విద్య, వైద్యం అందించాలి

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

కొల్చారం, మే 18, ప్రభాతవార్త: పేదవారికి విద్య వైద్యం, పిరమైపోయింది దేశంలో 75 శాతం, పేదలే ఉన్నా వారికి కనీసం కార్పొరేట్ విద్య,వైద్యం అందడంలేదని ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 100కు 100 శాతం కార్పొరేట్ విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. పేదవాడు చదువుకోడానికి, విద్య వ్యాపారం అయిపోతుంది పేదోడు అనారోగ్యానికి గురవుతే కార్పొరేట్ వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారు, ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబీకులు వీధిన పడుతున్నారు. అందుకే రాష్ట్రంలో సిఎంఆర్ఎఫ్ ఇస్తున్నారని, లక్ష ఖర్చు అవుతే 40 శాతం మాత్రమే సీఎంఆర్ఎఫ్ క్రింద ఇస్తే, పేషెంట్ మందుగోలీలకు సరిపోవడం లేదు.జాతీయ పార్టీలు రాష్ట్ర పార్టీలు ఎన్నికల సమయంలో మీకు అన్ని విధాలుగా ఆదుకుంటామని మైకు పట్టుకొని ఒకరిని మించి ఒకరు భూమికి ఆకాశానికి అందని హామీలు ఇచ్చి, పేదోళ్ల ఓట్లను నమ్మించి పూర్తిగా దోచుకొని, సీటు మీదికిరాగానే ఇచ్చినా హామీలన్నీ గాల్లో కలిసి పోతున్నాయి.అందుకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పేదోళ్లకు కార్పొరేట్ వైద్యం,విద్య అందించాలి, లేనట్లయితే ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. పేదవారికి ఎకరం భూమి లేదని, అందుకని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తక్షణమే పేదలను గుర్తించి, వారికి భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పేదోడు పేదోనిగనే ఉండిపోతుం దని, అభివృద్ధికై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముం దడుగు వేయాలన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు రాయితీ మీద ఎరువులు అంచేయాలన్నారు. దేశ వ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ పనులను రైతులు అను సాధనము చేసే రైతులను ఆదుకోవాలని, రైతులకు 90 శాతం రాయితీ ఇచ్చి రైతును రాజుగా చెయ్యా లని, దేశానికి రైతే వెన్నుముక్క రైతు లేకపోతే బతుకు లేదు, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



వనదుర్గామాతను దర్శించుకుంటున్న భక్తులు(ఇన్‌సెట్‌లో వనదుర్గామాత)

## కిటకిటలాడిన ఏడుపాయల

### బోనాలు, ఒడిబియ్యం సమర్పించి మొక్కల చెల్లింపులు

పాపన్నపేట,మే 18,ప్రభాతవార్త: భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న వనదుర్గ భవాని క్షేత్రం దుర్గమ్మకు జన హారతి పట్టారు. వేసవి సెలవులు, ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో పుణ్యక్షత్రం కిటకిటలాడింది. వేసవి సెలవులు, ఆదివారం సెలవు దినం కావడంతో సుధీర ప్రాంతాలనుంచి అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. వీరు మ్నాజీ రా నదిలోని వివిధ పాయల్లో పుణ్య స్నానాలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు , బోనాలు మొక్కలు చెల్లించుకున్నారు. వీరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, శ్యాం, బత్తిని, నర్సింలు, రాజు, వరుణాచారి, తదితరులు ఏర్పాటు చేయగా వేదపండితులు శంకర శర్మ, పార్థివ శర్మ ,రాము శర్మ, నాగరాజు శర్మ తదితరులు పూజలు నిర్వహించారు, ఏడుపాయలలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో ప్రత్యేక బందో బస్త్ చర్యలు చేపట్టారు.

**పాఠశాలల మౌలిక సౌకర్యాలకు రూ. 30.80 లక్షలు మంజూరు**

హుస్నాబాద్ రూరల్, మే 18, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం రోజున జిల్లా డిఎమ్ఎఫ్టి నుండి రూ 30.80 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వాలు జారీ చేశారు. విడుదలైన నిధులతో హుస్నాబాద్ మండలంలోని పోతారం (ఎస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంఫౌండ్‌వాల్/టాయిలెట్స్ బ్లాక్ నిర్మాణంకు 16.80 లక్షలు, మండలంలోని తోటపల్లి గ్రామంలో గల మండల ప్రజా పరిషత్ పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ 14 లక్షలు కేటాయించినట్లు ఉత్తర్వాలో పెర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు మంజూరు చేయడం పట్ల మండల వాసులు హర్షం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

**పేదింటి ఆడపడుచు పెళ్లికి పుస్తెలు, మెట్టెల బహూకరణ**

నర్సాపూర్ మే 18 ప్రభాతవార్త: పేదింటి ఆడపడుచు పెళ్లికి మాజీ కౌన్సిలర్ ఎర్రగొల్ల లతారమేష్‌యాదవ్ పుస్తెలు,మెట్టలను బహూకరించారు. నర్సాపూర్ రెండవ వార్డుకు చెందిన కరణం మంజుల కృష్ణ దంపతుల కూతురు వివాహం ఆదివారం ఉండగా ఈ విషయాన్ని తెలుసుకున్న లతా రమేష్‌యాదవ్ వివాహానికి హాజరై పుస్తెలుమెట్టలను అందజేశారు. అంతేగాక ఇటీవల నర్సాపూర్ మున్సిపాలిటీలోని నాలుగవ వార్డుకు చెందిన వడ్డే నరసయ్య కూతురు వివాహం ఈ నెల 15న జరుగగా వివాహ ఖర్చులకోసం 15 వేల విలువగల వస్తువులను అందజేశారు. లతా రమేష్ యాదవ్ ఆపదలో ఉన్నవారికి తన వంతు సహాయాన్ని అందించడం అభినందనీయమని పలువురు పట్టణవాసులు అన్నారు.

## తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

పాపన్నపేట, మే 18, ప్రభాతవార్త: తల్లిదండ్రుల నుంచి తప్పిపోయిన బాలుడిని, నీటమునిగిన బాలికను పోలీసులు రక్షించారు. ఈ సంఘటన మండల పరిధిలోని ఏడుపాయల క్షేత్రంలో ఆదివారం జరిగింది. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఏడుపాయల వనదుర్గ భవానిమాతను దర్శించుకునేందుకు కామారెడ్డి జిల్లాలోని చింతపల్లి గ్రామానికి చెందిన నరేష్‌గౌడ్ కుటుంబసభ్యులతో కలిసి ఏడుపాయలకు చేరుకొని అమ్మవారిని దర్శించుకొని వస్తున్న క్రమంలో బాలుడు లలిత్‌గౌడ్(4) తల్లిదండ్రుల నుండి తప్పిపోయి రాజగోపురం వద్ద తచ్చాడుతుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక పోలీసులు గమనించి బాలుడిని చేరదీసి వాకాడు చేయగా బాలుడు తప్పి పోయడనీ గమనించిన కుటుంబీకులు ఇఓ కార్యాలయం వద్ద చేరుకోగా బాలుడి తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు.

**నీట మునిగిన బాలికను కాపాడిన పోలీసులు...**

చెక్‌డ్యాం నీట మునిగిన బాలికను పోలీసులు కాపాడి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక క్యూర్టీ పోలీస్ ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుల్ యాదగిరి, రాజేందర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడుపాయల క్షేత్రం లో నీటి ప్రమాదాల నివారణకు గత ఏడాది జూన్ 24న ప్రత్యేక పోలీసుల గస్తీని ఏర్పాటు చేసి నీటి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలు ఆచరించెప్పుడు నీటి లోతు తెలియక నీటి ప్రమాదాల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారని, దిన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పోలీసులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## బైకును ఢీకొన్న ట్రాక్టర్. భార్యభర్తలకు గాయాలు

అల్లాదుర్గం, మే 18, ప్రభాతవార్త: 161వ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో భార్యభర్తలు గాయపడిన సంఘటన ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల పరిదిలోని గొల్లకుంట తండాకు చెందిన రాథోడ్ సురేష్ తన భార్యతో కలిసి అల్లాదుర్గం నుంచి గొల్లకుంట తండాకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో పెద్ద శంకరంపేట చికోడ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కార్తీక్ జోగిపేట నుంచి పెద్ద శంకరంపేటకు వెళుతుండగా పోలీసు ఠాణా సమీపంలో 161 జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులు భార్యభర్తలను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కుక్కల దాడిలో గొర్రెల మృతి

చిన్నశంకరంపేట, మే 18,ప్రభాతవార్త: చిన్నశంకరంపేట శివారులోని వ్యవసాయ పొలం వద్ద ఉన్న గొర్రెల మందపై కుక్కలు దాడి చేసి 6 గొర్రెలను కొరికి చంపిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు, గొర్రెల యజమానిక తెలిపిన సిద్దెని నర్సింలు, దుర్గయ్యలు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధి కుర్మపల్లి గ్రామానికి చెందిన నర్సింలు, దుర్గయ్యల గొర్రెల మందపై ఉర కుక్కలు దాడి చేసి ఆరు గొర్రెలను కొరికి చంపివేశాయి. ఉదయం వచ్చి చూడగా గోర్రెలన్ని చెల్లా చెదురుగా పడి చనిపోయి ఉన్నాయి. ఈ సంఘటనలో సుమారుగా 60 వేల ఆస్తి నష్టం జరిగినట్లు గొర్రెల యజమానులు నర్సింలు, దుర్గయ్య తెలిపారు. గొర్రెల యజమానులు గొర్రెలు,మేకల కళేబరాలతో పరిశ్రమ గేటుముందు ఉంచి నిరసన తెలిపారు. పరిశ్రమ యజమాన్యం స్పందించి తగిన నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పరిసర ప్రాంతాలలో పరిశ్రమలు ఉండటంతో ఉర కుక్కలు కూడ ఎక్కువగా ఉన్నాయని, గత సంవత్సం నవంబర్‌లో కూడ 12 గొర్రెలపై దాడి చేసి చంపేశాయని వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయంపై గ్రామాధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశామని వారు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైన గ్రామాధికారులు, పోలీసులు స్పందించి గ్రామాలలో స్వైర విహారం చేస్తూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఉర కుక్కలను నియంత్రించాలని కోరుతున్నారు.